# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
14 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




## గుప్తనిధుల తవ్వకాలతో పట్టుబడిన దుండగులు

**- అసలు నిజం బయటపడింది**

**- మే నెలలో జరిగిన మృత్యువు ఘటనపై విచారణతో వెలుగులోకి**

**కొడంగల్ ఆగస్టు 13 (నినాదం న్యూస్)**
నిజం నిప్పులాంటిదనీ, నిజం బయటకొచ్చేలోపు అబద్ధం ప్రపంచమంతటా చుట్టివచ్చిందనే సామెతలు తెలుగు ప్రజలకు తెలియనివి కాదు. ఆనోట ఈనోట సందర్భానుసారంగా ప్రతిపౌరుని నోట వినబడుతుంటది. నిజం నిదానంగా బయటకొస్తుందనీ, లంగతనం, దొంగతనం దాగవనీ ఏనాటికైనా బయటపడేవేననీ పెద్దలు చెబుతుంటారు. ఈమాటలు అక్షరాలా ఇది నిజమైంది. అసలు వాస్తవాలు బయట పడింది ఇలా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొం రాస్ పేట్ మండలం నాందార్ పూర్ గ్రామ సమీపంలో కల్వర్టు దగ్గర గత మే నెలలో కుళ్ళిపోయిన శవం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహం చెంతకు చేరుకుని, పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ ఆధారంగా కుటింబీకులకు సమాచారం అందించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని కుటుంబ సభ్యుల సూచన మేరకు కేసు నమోదు చేసి,పోలీసులు విచారణ జరుపుతున్న క్రమంలో మృతదేహానికి కారణం,కారకులు, అసలు ఎలా జరిగింది, ఎందు కు జరిగింది అనే వాస్తవాలు బయటకు వచ్చాయి.

**గుప్త నిధుల తవ్వుతుండగా మరణం**

తేదీ 21-7-2024 నాడు పరిగి నియోజకవర్గం, దోమ మండలం, దాదాపూర్ గ్రామానికి చెందిన సత్యప్ప అనేవ్యక్తి బొంరాస్ పేట్ మండలం లోని నాందార్ పూర్ గ్రామ సమీపంలోని కల్వర్టు దగ్గర ముళ్ళకంపలో కుళ్ళిపోయిన మృతదేహంతో లభ్యమైనాడు. మృతుని కుమారుడు కుమ్మరి నరేష్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్ లో పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం కేసు విచారణ లో భాగంగా పోలీసులు మృతుని వ్యక్తిత్వం పై ఆరా తీయగా తెలిసిన విషయాలు పాలొస్ సత్తయ్య ఏసత్యనారాయణ, తురబ్ నగర్ అంబర్ పేట్ హైదరాబాద్ అతని స్థానికత సీతారామపురం గ్రామం, గుండాల మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా కు చెందిన ఇతను గత ఐదు సంవత్సరాల క్రింద గుప్తనిధులు తవ్వడం ప్రారంభించాడు. మొదట్లో భువనగిరి, నల్లగొండ లలో ప్రయత్నం చేసినాడు. ఎలాంటి గుప్తనిధులు లభించకపోవడంతో ఆపని ఆపేసిన తాను మళ్ళీ సుమారు గా ఏడాదిన్నర క్రితం మహబూబ్ నగర్ జిల్లా సల్కర్ పేట్ గ్రామంలో గల గుట్టల్లో నిధులు ఉన్నట్లు తెలుసుకుని అక్కడికి వెళ్లి చూడగా, ఏనుగు బొమ్మ ఉండి, రాతి కట్టడంతో నిర్మితమైన తూము వలే ఉన్నదని, తర్వాత తనకు తెలిసిన గురువుతో విషయం -మిగతా 2లో

## అల్వాల్‌లో... హైడ్రా యాక్షన్

**అల్వాల్, ఆగస్టు 13 (నినాదం న్యూస్)**
హైడ్రా నుండి స్పెషల్ ఆఫీసర్స్ మంగళవారం శ్రీ సాయి సూర్య కాలనీలోని ఓ పార్క్ స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడని విజిట్ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే ఆల్వాల్ శ్రీ సాయి సూర్య కాలనీ అసోసియేషన్ లో సర్వే నెంబర్ 164లో 1120 గజాల పార్కు స్థలాలు కలవు అందులో ఈస్ట్ 548 గజాలు వెస్ట్ 570 పార్క్‌కి కేటాయించిగ వెస్ట్ పార్క్‌లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని అందులో నుండి 235 గజాల ప్లాటును వేరే వారి మీద రిజిస్ట్రేషన్ చేసి దాని మీద అక్రమంగా పర్మిషన్ తీసుకొచ్చి 365 గజాల్లో గ్రౌండ్ ప్లేస్ త్రీ స్లాపులు వేశారు ఇదే విషయంపై కాలనీవాసులు హైడ్రాకు కాంప్లంట్ చేయగా వారు స్పందించి మంగళ వారం కాలనీకి విజిట్ చేసి దీనిపై చర్యలు తీసు కొని దీనిని కూల్చివేయడానికి నోటీసులు పంపిసా_్తమని వారు తెలియజేశారు. అలాగే వెస్ట్‌లో ఉన్న 548 గజాల పార్క్ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని కొందరు మార్కెట్లో అమ్మకానికి పెట్టడం జరుగుతుందని వెల్లడించారు. హైడ్రా ఆక్రమణ దారులకు నోటీసులు పంపిస్తామని తెలియజే శారు. స్థానికులు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన సుమారు వందల కాలనీలలో రిజిస్ట్రేషన్ పార్కులు చేయడం వలన భావితరాలకు పిల్లలకు ఆడుకోవడానికి ఎలాంటి క్రీడా ప్రాంగణాలు లేకుండా జరిగే ప్రమాదం ఉంది. కావున హైడ్రా కచ్చితంగా వీటిపైన కఠినంగా వ్యవహరించి వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి ఇకముందు ఎలాంటి కబ్జాలు జర గకుండా చూడాల్సిన బాధ్యత కమిషనర్ తీసుకో వాలని స్థానికులు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి ఉప అధ్యక్షుడు కలచ్చు గారి రాజిరెడ్డి, మాజీ ప్రెసిడెంట్ సుబ్బారావు,రాఘవేందర్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.





## రెవిన్యూ మంత్రి వేసిన మొక్కకు రక్షణ ఏది?

**పాలేరు ఆగస్టు 13(నినాదం న్యూస్)**
నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో 4/8/2024 తారీఖున చెన్నారం గ్రామంలో పాండవ చెలక కాలనీలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచ్చేసి సిసి రోడ్ల శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో క్రీడా మైదానంలో మహాగని, పేరు గల చెట్టు ని ఆయన చేతుల మీదుగా ఫారెస్ట్ ఆఫీసర్లు 600 రు,, ఖరీదు చేసే మొక్కను క్రీడ మైదానం పరిధిలో నాటారు. ఈ మొక్క ప్రాముఖ్యత ఏమిటంటే 25 సంవత్సరాల తర్వాత ఈ మొక్క వ్యాల్యూయేషన్ 60 వేలు పలుకుతుందని అలాంటి మొక్కని మంత్రి చేతుల మీదుగా వేసి గ్రామంలో గుర్తింపు ఉండాలని నాటించారు. పట్టుమని పది రోజులు దాటకముందే దానికి రక్షణ లేక నిలువునా ఎండిపోయింది. మంత్రి వేసిన మొక్కకే రక్షణ లేకపోవడంతో పలు విమర్శలు వెల్లువేత్తున్నాయి. కనీసం మంత్రి వేసిన మొక్కపై పరివేక్షణ చేయకుండా కనీసం రక్షణ కవచం ఏర్పాటు చేయకపోవటం వల్లనే ఆ మొక్క ఎండిపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.




## పేదల భూములు దోచిపెట్టడం అభివృద్ధా ?

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు**

**కొడంగల్ ఆగస్టు 13 (నినాదం న్యూస్)**
అభివృద్ధి పేరుతో కొడంగల్ నియోజకవర్గంలో రైతులు,పేదల భూములు లాక్కొని పెట్టుబడుదార్లకు దోచి పెట్టడం అభివృద్ధా అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్ రాములు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం కోడంగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన భూ సదస్సు కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోడంగల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య అధ్యక్షతన జిల్లా భూ సదస్సు రెడ్డి బసి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట రాములు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మ కంపెనీ పేరుతో హకింపేట్, లగచర్ల,పోలేపల్లి,పులిచర్ల తాండ,రోటిబండా తాండ 1274 ఎకరాలు కొడంగల్ మండలం, ఎరాన్ పల్లి గ్రామంలో 74 ఎకరాలు మెడికల్, నర్సింగ్ కాలేజ్ నిర్మాణం పేరుతో పేదల భూములు సేకరించడం కోసం ప్రభుత్వము ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాలు కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి వ్యతిరేకం కాదు కాని అభివృద్ధి పేరుతో పేద రైతుల భూములు లాక్కొని పెట్టుబడుదారులకు, ఫార్మా కంపెనీలకు అప్పజెప్పడం సరైంది కాదు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో కొడంగల్ ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి అయిన మీరు అట్టి ప్రజలకు అభివృద్ధి పేరుతో అన్యాయం చేయడం దురదృష్టకరమన్నారు. మీరు అభివృద్ధి చేయాలనుకుంటే కొడంగల్‌లో ఉన్నటువంటి 1156 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని కొడంగల్ ప్రజలను భాగస్వామ్యం చేసి అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ విధానాలే, రేవంత్ రెడ్డి అవలంబిస్తున్నా రాని





## అధికార యంత్రాంగం అలసత్వం వీడి తక్షణమే చర్యలు చేపట్టాలి



**మునగాల,ఆగస్టు 13(నినాదం న్యూస్):**
గత నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు మునగాల గ్రామంలోని పరిసర ప్రాంతాలు అపరిశుభ్ర వాతావరణంతో దోమలు, ఈగల వ్యాప్తితో గ్రామ ప్రజలు విష జ్వరాల బారిన పడుతూ మంచం పడుతున్నారని తక్షణమే అధికార యంత్రాంగం అలసత్వం వీడి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మునగాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉడుం కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం మునగాల మండల కేంద్రంలోని పలు వీధుల్లో వారు ప్రత్యక్షంగా పర్యటిస్తూ స్థానిక ప్రజలు పడుతున్న అనారోగ్య సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మొత్తం ఏ వీధిలో చూసిన చెత్తాచెదారం, డ్రైనేజీ మురుగు కాలువల నీరు, నివాసగృహాల్లోని వ్యర్థపు నీరు, వర్షపు నీరు నిల్వ ఉండి వాటిల్లో చెత్తాచెదారం, దోమలు,ఈగలు విజృంభిస్తూ అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉన్నదని తద్వారా నివాస గృహాల్లోకి ఈగలు దోమలు విపరీతంగా రావడం మూలాన గ్రామంలోని ఏ ఇంట చూసినా చికెన్ గునియా, టైఫాయిడ్ మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాల సోకి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం సీజన్లో అపరిశుభ్ర వాతావరణం తో వచ్చే సిజినల్ వ్యాధులు అరికట్టడంలో మరియు దోమల మందు పిచికారి, డ్రైనేజీ వ్యవస్థని పరిశుభ్రం చేయించడం,మురికి కాలువల్లో చెత్తాచెదారం ఎత్తి వేయించడం , బ్లీచింగ్ పౌడర్ చల్లించడం వంటి ముందస్తు సహాయక చర్యలు చేపట్టడంలో స్థానిక అధికార యంత్రాంగం అలసత్వం మూలాన నేడు గ్రామంలో ఎక్కడ చూసిన అనారోగ్యంతో మంచం పడుతున్న నివాసాలే కనిపిస్తున్నాయని ఇప్పటికైనా తక్షణమే, స్థానిక అధికార యంత్రాంగం స్పందించి గ్రామంలోని ప్రతి వీధిలో మరుగు కాలవని పరిశుభ్రం చేయించాలని, చెత్తాచెదారం ఎత్తివేంచి, బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తూ గ్రామం మొత్తం దోమల మందు పిచికారి చేయడం, ప్రతి ఇల్లు జరపీడితుల సర్వే చేసి వారికి తగిన మందులు పంపిణీ చేయడం వంటి చర్యలు చేపట్టాలని లేని ఎడల తాము ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం కావాల్సి వస్తుందని వారు తెలిపారు.

## డ్రైనేజీ వ్యవస్థ మార్చండి

### - కార్పొరేటర్ శాంత శ్రీనివాసరెడ్డి

**అల్వాల్, ఆగస్టు 13(నినాదంన్యూస్)**
అల్వాల్ డివిజన్‌లోని భీమ్రావు నగర్ కాలనీలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. డ్రైనేజ్ నీరు నాలల గుండా పోకుండాఓవర్ ఫ్లో వలన ఇబ్బందికరంగా మారిందని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డికి కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. వెంటనే వాటర్ అండ్ సి వరేజ్ వారిని పిలిపించి తగిన చర్యలు ఆదేశించారు. కాలనీవాసుల తో మాట్లాడి సంతృప్తి పడేలా చూశారు. డివిజన్ ను ముందు వరుసలో ఉండే ప్రయత్నం చేస్తానని ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ శేఖర్ ,ఇమ్రాన్ , స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్, అరుణ్, రేణుక, శ్వేత, సాయి లత, సాజిద్, ప్రశాంత్, కాలనీ వారు, నర్సింగ్ రావు, సాయికుమార్, శ్రీధర్, ప్రసాద్ ,గోపాల్ రావు, శోభ, శోభారాణి ,రాజు తదితరులు పాల్గొన్నారు.



## గుప్తనిధుల తవ్వకాలతో పట్టబడిన దుండగులు

(మొదటిపేజీ తరువాయి..)
చెప్పగా, నిధి తప్పకుండా దొరుకుతుందని ఎలాగైనా స్వంతం చేసుకోవాలనే ఆలోచనతో, సత్యనారాయణ తనకు తెలిసిన వ్యక్తుల ద్వారా తన ఇంటి దగ్గర ఉండే శర్మ, సుందరయ్య, సైదులు లకు ఈవిషయాన్ని తెలియపరచి, అందరూ కలిసి మాట్లాడుకొని, నిధులు తవ్వాలని నిర్ణయించుకున్నారు. తర్వాత నారాయణ పేట్ జిల్లా, కోస్గి మండలం లోని నాగసాని పల్లి గ్రామానికి చెందిన నాగరాజు, వెంకటయ్య మృతుడు సత్తయ్య లతో మాట్లాడి నిధులు తవ్వడానికి సహకరించవలసిందిగా కోరగా అందరూ ఒప్పుకొని, నిధులు తవ్వడానికి కావలసిన సామాగ్రి మూడు పారలు, మూడు గడ్డపారలు, రెండు గంపలు, మరియు వెలుతురు కోసం ఒక బ్యాటరీ తెచ్చుకున్నట్లు విచారణ లో తేలింది. సత్యనారాయణ, సత్యయ్య, సైదులు, వెంకటయ్య, శంకరయ్య, శర్మ, సుందరయ్య, నాగరాజు లు నిధి ఉన్నచోట కు పోయి, తూము గుండా లోపలికి దిగి చూడగా, అక్కడ అంతా చీకటి గా ఉండి ఊపిరాడడం కొంత కష్టం గా ఉన్నట్లు పేర్కొన్నారు., మరియు నిధులు తవ్వే సమయంలో పైన ఉన్న తూము రాళ్లు వాళ్ళమీద పడి చనిపోయే ప్రమాదం ఉన్నప్పటికీ నిధులు తవ్వడానికి సిద్ధపడ్డారు. మొదట నిధులు తవ్వడానికి ఒక గురువును పిలిచి, ఆయన సూచన మేరకు తూము కిందకు దిగిన స్థలంలో 18 ఫీట్లు కిందివైపుకు తవ్వమని చెప్పగా, వాళ్ళలో నలుగురు నిధులు తవ్వగా, ఇద్దరు వంట చేయడానికి, శంకరయ్య నిధి ఉన్న గట్టు మీద కాపలాగా, నాగరాజు తన పొలంలో మామిడి చెట్టు కింద ఉండి ఎవ్వరూ ఇటువైపు రాకుండా కాపలాగా ఉండేవారు. గురువు చెప్పినట్లు గా 18 ఫీట్లు లోపలికి తవ్వగా ఎలాంటి నిధులు లభించకపోవడంతో తవ్వడం కొన్ని రోజులు ఆపేసినారు.మళ్ళీ మే నెలలో హైదరాబాద్ పాతబస్తీకి చెందిన షకీల్ ను తీసుకుని వచ్చి చూపించగా, తవ్విన గుంత మూసి కొంచెం అటుగా తవ్వమని చెప్పగా తవ్వడం ప్రారంభించారు. షకీల్ ను కూడా నిధి తవ్వడానికి ఒప్పించారు. మే నెల 17 తేదీన ఉదయం 9 గంటలకు గుప్త నిధుల తవ్వకాలకు మునుపటి ప్రకారం రంగంలోకి దిగారు. మధ్యాహ్నం అందాజ1.30నిమిషాలు సమయంలో గుప్త నిధుల తవ్వుతుండగా పైన ఉన్న రాయి కూలి సత్యయ్య మీద పడగా అక్కడికక్కడే చనిపోయాడు. అందరూ కలిసి సత్యయ్య ను బయటకు తీసినారు.శవం ఇక్కడే ఉంటే తమ అందరి మీద అనుమానం వస్తుందని ఆలోచించి మృతుడిని అతని ద్విచక్ర వాహనంపై పై కూర్చోబెట్టి ఏదైనా కల్వర్టు పై నుంచి ప్రమాదంలో మృతిచెందినట్లు గా వక్రీకరించాలనీ తలచి, అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో శర్మ యొక్క కారు నంబర్ టిఎస్ 07 హెచ్ ఎక్స్3746వాహనం లో మృతదేహం తీసుకెళ్లి నాందార్ పూర్ కల్వర్టు దగ్గర ఎవరూ లేనిది చూసి, మృతుడి ద్విచక్ర వాహనంతో సైదులు నాలుగైదు సార్లు కల్వర్టు కు గుద్దినాడు. తర్వాత మృతుడి ని ద్విచక్రవాహనంపై కూర్చోబెట్టి అందరూ కలిసి ఆక్సిడెంట్ అని నమ్మించడానికి కల్వర్టు పక్కనుంచి తోసేసినట్లు,అందరూ కలిసి చేసిన నేరాన్ని విచారణ లో శంకరయ్య ఒప్పుకున్నట్లు ఎస్సై రవూఫ్ తెలిపారు. మళ్ళీ ఈనెల 12న సాయంత్రం 4 గంటల సమయంలో మిగతా అందరూ కలిసి నిధులు తవ్వుతుండగా, వారిని పట్టుకుని కొడంగల్ సర్కిల్ ఇనిస్పెక్టర్‌కు అప్పగించినట్లు ఎస్సై రవూఫ్ తెలిపారు.మంగళవారం కొడంగల్ పట్టణం లోని సర్కిల్ ఇనిస్పెక్టర్ కార్యాలయంలో నేరస్తులతో విచారించి నేరము చేయడానికి ఉపయోగించిన కారు, మరియు ఎనిమిది సెల్ ఫోన్లు, సామాగ్రిని సీజ్ చేసినట్లు సిఐ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. నేరస్తులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## పేదల భూములు దోచిపెట్టడం అభివృద్ధా ?

(మొదటిపేజీ తరువాయి..)
ఆ విధానాలు మార్చుకోకపోతే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కొడంగలు నియోజకవర్గంలో ఉండే ప్రారంభమవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అటవీ భూములలో సాగులో ఉన్న గిరిజనులకు అటవీ హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహిపాల్, ఉపాధ్యక్షులు,బుస్స చంద్రయ్య, వ్యకాసం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సంఘము, జిల్లా అధ్యక్షులు కే చంద్రయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరాన్ పల్లి శ్రీనివాస్,సీఐటీయూ నాయకులురామకృష్ణ,శ్రీనివాస్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ అసైన్డ్ భూములలో సాగులో ఉన్న సాగుదారులకు పట్టా పాస్ బుక్‌లో ఇవ్వాలి ధరణి పోర్టల్ వల్ల ఏర్పడిన భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సదస్సు నిర్వహించారు. భవిష్యత్తులో పేదల భూ సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్ర మంలో ప్రజాసంఘాల నాయకులు కళాకారులు సంఘం నాయకులు కొత్తూరు బాలు, ఉద్యమ కారుల సంఘం నాయకులు శ్రీనివాస్, మల్కయ్య, సుదర్శన్, సతీష్, శ్రీనివాస్, సత్తయ్య, రఘురామ్, రైతులు మల్లికార్జున్, గోపాల్ నాయక్,బస్సప్ప, యాదయ్య,శివకుమార్, సేవ్య నాయక్, రాములు, అనంతయ్య, అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు

### - ఇరువురికి స్వల్ప గాయాలు

**ఆళ్లపల్లి ఆగస్టు 13 నినాదం న్యూస్**
ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఇరువురికి స్వల్ప గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కిచ్చనపల్లి గ్రామానికి చెందిన మొల్కం పాపయ్య, ఎట్టి నరసయ్య, పాయం కృష్ణ, ముగ్గురు ఒక బైక్ మీద సిద్దారం వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తున్న క్రమంలో ఆర్ ఐ బుల్లిబాబు మర్కోడు విధుల నిమిత్తం వచ్చి మండల కేంద్రంకు వెళ్తున్న క్రమంలో వీరిద్దరి ద్విచక్ర వాహనాలు బండారుగూడెం దగ్గర ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు స్వల్ప గాయాలతో గాయపడ్డారు.

క్షతగ్రాంతులు టు వీలర్ బైక్ మీద వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించుకుని మెరుగైన వైద్యం కోసం 108లో కొత్తగూడెం తరలించారు.

## బాబోయ్ కుక్కల దాడులు...

### - పట్టించుకోని అధికారులు

**అల్వాల్, ఆగస్టు 13 (నినాదం న్యూస్)**
అల్వాల్ సర్కిల్ పరిధిలో భారతి నగర్ శ్రీనివాస్ నగర్ ప్రశాంత్ నగర్ మచ్చ బొల్లారం డిజిటల్‌లోని ప్రెసిడెంట్ కాలినిలో కుక్కల బెడద ప్రజలు పిల్లలు తీవ్రంగా ఇబ్బందుల గురి అవుతున్నారు. చిన్నపిల్లలను షాపులకు పంపాలంటే భయభ్రాంతులకు గురి అవుతున్నారు. మంగళవారంఅల్వాల్ తాజాగా అల్వాల్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద వీధి కుక్క ఓ బాలుడిపై దాడి చేసింది. పిల్లాడి కాలి పిక్క పట్టి లాగడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బాలుడిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రతిరోజూ వీధి కుక్కల రంగారెడ్డి జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతున్నాయి. మునిసిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. వెంటనే కుక్కలను నియంత్రించాలని పలు కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.



# అసహనంతోనే బిఆర్ఎస్ నాయకుల విమర్శలు

## మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్

**భీమదేవరపల్లి ఆగస్టు 13 (నినాదం న్యూస్)**

రైతు రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలు ఖండించారు. హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడితే మంత్రిపై సుదర్శన్ రెడ్డి అహంకారంతో మాట్లాడడం మంచిదికాదన్నారు. కాంగ్రెస్ పార్టీని అవినీతి అనే ముందు ఢిల్లీ మద్యం కేసులో కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత అరెస్టై ఇప్పటికే జైల్లో ఉన్న విషయం సుదర్శన్ రెడ్డికి కనపడట్లేదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా పాలన అందిస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు సవాల్



చేసి ఇప్పుడు తోక ముడుస్తున్నాడని ఎద్దేవాచేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రతి అవినీతి కుంభకోణంలో హరీష్ రావు పాత్ర ఉందని ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆంధ్ర ఎంపీలతో చేసిన పోరాటం తెలంగాణ ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా అందరికీ తెలుసన్నారు. అలాంటి పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. రైతు రుణమాఫీ విజయవంతంగా కొనసాగుతుందని ఆగస్టు 15న మూడో విడత కూడా పూర్తవుతుందని, అప్పుడు బిఆర్ఎస్ నాయకుల ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని అయోమయంలో మాట్లాడుతున్నారని అన్నారు. బ్యాంక్ అకౌంట్ లో ఆధార్ కార్డుల విషయంలో సాంకేతిక సమస్యలు ఉన్న వాటి గురించి కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ నిర్వహణ సరిగా చేయకపోవడమే కాకుండా ఆ శాఖలో అవినీతికి అవకాశాలు కల్పిస్తూ సుమారు 50 వేల కోట్ల వరకు అప్పులు చేసిన విషయం బిఆర్ఎస్ నాయకులు మర్చిపోతున్నారని దుయ్యబట్టారు. ఆర్టీసీ స్థలాల లీజు పేరిట బిఆర్ఎస్ నాయకులు దశాబ్దాల వరకు లీజు దక్కించుకున్న విషయం ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విషయంలో బయటపడిన నేటికి మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తుండడం వారికే చెల్లుతుందని అన్నారు.

### షాపూర్ నగర్ చౌరస్తాలోని పాదచారుల

# వంతెనను ప్రారంభించాలి

**- ఫ్లెక్సీ ప్రదర్శనలతో బిజెపి నేతలు ధర్నా**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్‌లో నిర్మించిన పాధచారుల వంతెన పనులు 6 నెలల క్రితమే పూర్తి అయినా ప్రారంభానికి నోచుకోకపోవడాన్ని స్థానిక బిజెపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిజెపి మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రంగంపేట, అసెంబ్లీ కన్వీనర్ సాయి జైవాంత్‌ల నాయకత్వంలో జూన్ నెలలో ఒకసారి జూలైలో మరొకసారి కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ గాజులరామారం ఉప కమిషనర్ లకు వినతి పత్రాలు సమర్పించినా పాదచారుల వంతెన ప్రారంభానికి చర్యలు తీసుకోకపోవడంపై అధికారుల తీరును తప్పుపట్టారు. వాహనాలతో రద్దీగా ఉండే షాపూర్ నగర్ చౌరస్తాలో పాదచారులు రోడ్డు దాటడం వల్ల ప్రమాదాలకు గురవుతు న్నారని ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో గత నెల కమిషనర్‌కు అల్టిమేట్ సహితం ఇచ్చామన్నారు. పది రోజుల్లో బ్రిడ్జి ప్రారంభించకపోతే బిజెపి నాయకత్వంలో నిరసన తెలియజేస్తూ బ్రిడ్జి పైకి వెళ్తాం అని అధికారులకు సూచించి 20 రోజులు గడుస్తున్నా ఎటువంటి చర్య తీసుకోకపోవడంతో మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ బ్రిడ్జి పైకి వెళ్లి నిరసన తెలిపారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి పాదచారుల సౌకర్యార్థం నిర్మించిన వంతెనను వెంటనే ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని లేనిపకలో బిజెపి ఆధ్వర్యంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్






రెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, ఆయా డివిజన్లో పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చెరుకులకు వచ్చే తెగుళ్లపై అవగాహన

**పాలేరు ఆగష్టు 13(నినాదం న్యూస్)**

నేలకొండపల్లి మండలంలోని మధుకాన్ షుగర్స్ ఆధ్వర్యంలో చెన్నారం గ్రామంలో రైతు చింత నిప్పు సైదులు, పలువురు రైతుల పంట పొలాల్లో చెరుకులో వచ్చే పలు రకాల తెగుళ్లపై తెలంగాణ చెరుకు తెగుళ్లు పురుగుల శాస్త్రవేత్త డాక్టర్ విజయ కుమార్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకి చెరుకులో వచ్చే తెగుళ్లు పురుగుల గురించి పంట నష్టపరిచే వాటి గురించి రైతులకి అవగాహన చేశారు. వేరు పురుగు ఎలా నివారించాలి అనేదానిపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ చెరుకు అభివృద్ధి శాస్త్రవేత్తలు. తెలంగాణ చెరుకు ప్రధాన శాస్త్రజ్ఞులు డాక్టర్ బాలాజీ నాయక్, రుద్రూరు వ్యవసాయ చేరుకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణ చైతన్య భూ పరీక్ష శాస్త్రవేత్త, డాక్టర్ దినేష్, చెరుకు కొత్త రకాల తయారీల శాస్త్రవేత్త,మధుకాన్. నుండి ఇజం కేర్ డిజిఎం అప్పారావు, క్రేన్ మేనేజర్ పి రామారావు, ఫీల్డ్ మాన్ నేల్లూరి రమేష్, దేవయ్య, రైతులు పలువురు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**మునగాల,ఆగస్టు 13 (నినాదం న్యూస్):**

పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలే సామేలు, ఓరుగంటి రవి పేర్కొన్నారు. మంగళవారం మునగాల మండల పరిధిలోని బరాఖత్ గూడెం లో సీఎం సహాయ



నిధి లబ్ధిదారులైన జి.లచ్చమ్మ, ఎస్.కె నూర్జహాన్, బి.కిరణ్ లకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందన్నారు. ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెణబోతు వీరారెడ్డి,చేగోండి శ్రీను,షేక్ ఇమాం వలి,అలుగుబెల్లి కర్ణాకర్ రెడ్డి,రెడ్డిపల్లి బిక్షం లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు) మీద గౌడ సోదరులకు అవగాహన

**చొప్పదండి ఆగస్టు 13(నినాదం న్యూస్)**



చొప్పదండి మండలంలో కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు) మీద గౌడ సోదరులకు అవగాహన, వర్క్ షాప్ నిర్వచించడం జరిగింది. ఈ కార్క్రమంలో రాక్ మౌంటెన్ క్లైమ్బింగ్ లో నిష్ణాతులైన శిక్షకుల ద్వారా కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు) ఉపయోగించు విధానం, మెలుకువలు నేర్పించడం జరిగింది. గీత కార్మికులుకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉండాలని బీసీ సంక్షేమ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ట్రైనింగ్ ప్రోగ్రాం ఇస్తున్నారు.అందులో భాగంగా మంగళవారం రోజున ట్రైనింగ్ ఏర్పాటు చేసి గీత కార్మికులకు ట్రైనింగ్ ఏర్పాటు చేశారు . నియోజకవర్గం కు 100 కాటమయ్య రక్షణ కవచం కిట్లు మంజూరు చేసిన బిసి సంక్షేమశాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , ఎమ్మెల్యే మేడిపల్లికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఆనంతరం వన మహోత్సవం సందర్భంగా తాటి వనంలో ఈత చెట్లు నాటిన ఎక్సైజ్ సుపరిండెంట్ పగిడిపల్లి శ్రీనివాస్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, ఎస్సై విజయ భాస్కర్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, చొప్పదండి మండల గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, బొడిగె నందయ్య, బొడిగె హనుమంతు, బుర్ర మల్లికార్జున్, పొన్నం లచ్చయ్య, బూరుగు కుమార్ స్వామి, బొడిగె శ్రీనివాస్, కాటమయ్య రక్షణ కవచం సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**- పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్**

**చేవెళ్ల ఆగస్టు 13(నినాదం న్యూస్):**




ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీచైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బుజ్జి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బస్సు విద్యార్థులను ఎక్కించుకొని ఇంటిదగ్గర వదిలిపెట్టడానికి బయలు దేరింది పాఠశాల నుండి వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గరకి రాగానే బస్ బ్రేకింగ్ హెర్ ట్యాంక్ ఊడిపోయి రోడ్డుపై పడింది అదే హైవే రోడ్డుపై జరిగి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందారు. ప్రమాదం జరిగిన నుండి విద్యార్థులు గంటపాటు బస్సులోనే ఉన్నారు. ఆ తర్వాత వారి తల్లిదండ్రులు వచ్చి చిన్నారులను తీసుకెళ్లారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆ స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని ఈ ఘటనని సుమోటోగా స్వీకరించి పోలీస్‌లు పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని పిడిఎస్‌యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తున్నామని పిడిఎస్‌యు చేవెళ్ల డివిజ న్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ అన్నారు. ఆర్టీఏ అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి పట్టించుకోకపో వడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.

## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

**చేవెళ్ల ఆగస్టు 13 (నినాదం న్యూస్):**

చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని సర్దార్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని చేవెళ్ల డివిజన్ బేగరి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయమైన విద్యా విధానం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఎస్ఎఫ్ఐ 1970 సంవత్సరంలో కేరళలోని త్రివేంద్రం లో ఏర్పడిందని అప్పటినుంచి ఇప్పట ివరకు దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాల నిర్వహిస్తూ అతిపెద్ద సంఘంగా ఎదిగిందని అన్నారు. అదేవిధంగా దేశంలో కేంద్ర విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘం ఎన్నికలలో ఎస్ఎఫ్ఎ అనేక విజయాలు సాధించిందని అన్నారు అదేవిధంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాల కోసం పనిచేస్తుందని విద్యారంగ సమస్యల కోసంఅనంతరం నూతన కమిటీని ఎన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు భాను ప్రసాద్ కార్యదర్శి ప్రవీణ్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్, సహాయ కార్యదర్శి అఖిల్, ఎస్ఎఫ్ఐ నాయకులు, బేగరి తేజ, చందు, తబ్రేష్ ,కిషోర్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వాహన దారులకు అవగాహన

**- డ్రైవింగ్ లైసెన్సులు నంబర్ ప్లేట్లు లేకుంటే క్రిమినల్ కేసులో నమోదు చేస్తాం**
**- ఎస్సైలు ప్రదీప్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి**



**చేవెళ్ల ఆగస్టు 13 (నినాదం న్యూస్)**
మోటార్ సైకిల్ లకు నంబర్ ప్లేట్స్,వాహనాదారులకు డ్రైవింగ్ లైసెన్సు లు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రదీప్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు చేవెళ్ల పట్టణంలో తనిఖీలు నిర్వహించి, అవగాహన కల్పించారు. అనుమానాస్పదంగా ఉన్న వాహనాల యజమానుల వివరాలను సేకరించారు. చేవెళ్ల పరిధిలో రోజు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు.అలాగే నెంబర్ ప్లేట్లు, డ్రైవింగ్ లైసెన్స్ లో లేకుండా వాహనాలు నడిపితే, మొదటిసారిగా అవకాశం ఇస్తున్నామని, మళ్లీ మళ్లీ రిపీటెడ్ గా తప్పులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్ రెడ్డిని పరామర్శించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ మహాదేవపురం వాస్తవ్యులు రవీందర్ రెడ్డి ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి మరో కారు ఢీకొట్టడంతో తలకు గాయాలైనాయి. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, మహాదేవపురం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేత జగదీశ్వర్ రెడ్డి తో కలిసి రవీందర్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# మేమెంతో మా వాటా అంతా

## పుస్తకం ఆవిష్కరణ

**జాతీయ బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్**

**కరీంనగర్, ఆగస్టు 13(నినాదం న్యూస్ )**
హౌసింగ్ బోర్డు చౌరస్తాలో రజక సంఘం మారుతి నగర్ గాయత్రి నగర్ అధ్యక్షులు నాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో అదేవిధంగా మారుతి నగర్ ట్రాలీ ఆటో సంఘం కృష్ణయ్య ఆధ్వర్యంలో రిక్షా సంఘం అధ్యక్షులు అంకుష్ బంగారు వర్తక సంగం అధ్యక్షులు శ్రీ రామోజీ రవీంద్ర చారి సదాశివ శాస్త్రి అదేవిధంగా హనుమాన్ సేవ జాతీయ గురుస్వామి భోగ శీను స్వామి మారుతి నగర్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు మెతుకు రజినీకాంత్, సంపత్, నరసయ్య, గొల్ల రాజు సతీమణి మారుతి నగర్ ఆంజనేయ స్వామి దేవాలయానికి విచ్చేసినటువంటి భక్తులందరికీ మంగళవారం రోజున దేవాలయం ముందట మేమెంతో మా వాటా అంతా అనే పుస్తకం ముదిరించి ఆవిష్కరణ చేయడం జరిగినది రాబోయే రోజుల్లో మా బీసీల సత్తా చూపిస్తామని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ బీసీ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ పుస్తక ఆవిష్కరణ నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో మారుతి నగర్ భజన మండలి సభ్యులు తదితర ప్రజలు పాల్గొన్నారు.



# మా డివిజన్‌పై వివక్ష చూపుతున్న మేయర్



**- 44వ డివిజన్ కార్పొరేటర్‌మెండి శ్రీలత చంద్రశేఖర్ మార్షల్**

**కరీంనగర్, ఆగస్టు 13(నినాదం న్యూస్)**
కరీంనగర్ నగర మేరు సునీల్ రావు మున్సిపల్ అభివృద్ధినిధులతో చేపట్టవలసిన పనుల్లో నగరంలోని 60 డివిజన్లకు సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అవాస్తవాలు మాట్లాడుతూ, నగర ప్రజలను మోసం చేస్తున్నారు. మున్సిపల్ స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు సంబంధించి పలు డివిజన్ లపై మేయర్ సునీల్ రావు వివక్ష చూపించడం వాస్తవం.మేజర్ సునీల్ రావు సమీప విలీన గ్రామాలు కలుపుకొని నగరంలోని 60 డివిజన్లో అభివృద్ధి పనులు పారదర్శకత సమానత్వం చూపించామని తన గుండెపై చేయి వేసుకొని వాస్తవాలు చెప్పాలని 44వ డివిజన్ కార్పొరేటర్ శ్రీలత చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. తమ సమీప డివిజన్లో 6 కోట్ల సాధారణ నిధులు రెండు కోట్ల స్మార్ట్ సిటీ నిధులు ఎల్ఆర్ఎస్, 15 ఫైనాన్స్ 14 ఫైనాన్స్ నిధులతో అభివృద్ధి పనులు జరిపి తమ డివిజన్ భారీ వర్షాలు పడితే ముంపుకు గురవుతుందని తెలిసి కూడా కనీసం ఆరు లక్షల సాధారణ నిధులతో కూడా అభివృద్ధి పనులు చేపట్టలేదు, అత్యధిక నిధులు కేటాయించిన డివిజన్లో నివాస ప్రజలు కడుతున్న మాధుర్యాన్ని తమ డివిజన్ ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్ కు ఇంటి పన్నులు నల్ల బిల్లులు ఇతర పనులు చెల్లిస్తున్నప్పటికీ కానీ తమ డివిజన్ అభివృద్ధి విషయంలో ఎందుకు వివక్ష చూపిస్తున్నారని ప్రశ్నించారు.ఇది ఉద్దేశపూర్వకంగా తమ డివిజన్ పై తమ డివిజన్ ప్రజలపై చేస్తున్న నిర్లక్ష్యమే అని ఆరోపించారు. పెద్ద డ్రైనేజీ వ్యవస్థ కూలిపోవడంతో వర్షాలు పడితే తమ డివిజన్ నీట మునుగుతుందని తెలిసి కూడా తమ డివిజన్ ప్రజలు అనారోగ్యాల బారినపడి తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని గతంలో జరిగిన అనుభవాలను మేయర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నూతన డ్రైనేజీ నిర్మాణం కోసం కౌన్సిల్ తీర్మానం జరిగిన తర్వాత టెండర్ నిర్వహించి పనులు ప్రారంభించే దశలో ఎందుకు ఆ పనులను నిలిపి వేయవలసి వచ్చిందో యావత్ కరీంనగర్ ప్రజలకు వాస్తవాలు చెప్పాలని కోరినారు.

# స్వతంత్ర సమరయోధులకు సన్మానం

**భీమదేవరపల్లి ఆగస్టు 13 (నినాదం న్యూస్)**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని స్వాతంత్ర్య సమరయోధులకు సన్మాన కార్యక్రమాలలో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని స్వతంత్ర సమరయోధుల భవనంలో సుమారు 30 మంది స్వాతంత్ర్య సమరయోధులను శాలువాలతో సన్మానించారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని ముల్కనూర్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజు అన్నారు.



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం రాకేష్ కుమార్ ఆదేశానుసారం ఈనెల 15వ తేదీ స్వతంత్ర దినోత్సవం వరకు ఈ సన్మాన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాలకు రాని స్వతంత్ర సమరయోధుల ఇండ్లకు వెళ్లి కూడా సత్కరించడం జరుగుతుందన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేస్తున్న కార్యక్రమం పట్ల స్వతంత్ర సమరయోధులు సంతోషం వ్యక్తం చేశారు. స్వతంత్ర సమరయోధులకు పెన్షన్ అందడంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ఆయా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్లతో మాట్లాడి సరి చేసుకోవాలన్నారు. స్వతంత్ర సమరయోధుల పెన్షన్ల సమస్యల విషయమై ప్రతి ఏడాది అక్టోబర్ - నవంబర్ నెలల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఉన్నత అధికారులు, బ్రాంచ్ అకౌంటెంట్ శ్రీనివాస్, స్వతంత్ర సమరయోధులు బొజ్జపూరి వెంకటయ్య, రాఘవరెడ్డి, కర్రి మల్లమ్మ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 20లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

**- 5 లీటర్ల గుడుంబా స్వాధీనం**



**బెల్లంపల్లి ఆగస్టు 13 (నినాదం న్యూస్)**
రామగుండం కమిషనరేట్ మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంవికె ఇంక్లైన్ ప్రాంతంలో గుడుంబా తయారు చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు మంగళవారం ఎస్ఐ సౌజన్య,తన సిబ్బందితో వెళ్లి తనిఖీలు చేశారు.ఈ తనిఖీల్లో గుడుంబా తయారీకి సిద్ధంగా ఉన్న సుమారు 20లీటర్ల బెల్లం పానకం గుర్తించి ధ్వంసం చేసామని,అదేవిధంగా 5లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.గుడుంబా తయారు చేసి అమ్ముతున్న బానోత్ రమేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు గుడుంబా తయారుచేసినా,అమ్మినా అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కాగజ్ నగర్ ఆగస్టు 13 (నినాదం న్యూస్ )**
కాగజ్ నగర్ మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం నందు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ సంస్థ కు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తమ అసెంబ్లీ ఎన్నికల సమయంలోని మ్యానిఫెస్టోలో పొందుపరిచిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 10 వేల వేతనం చెల్లిస్తామన్నది వెంటనే అమలులోకి తీసుకురావాలనీ, పెండింగ్ వేతనాలు బిల్లులు, చెల్లించి ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు .సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరిక జారీచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా మండల నాయకులు పుష్పా, శ్యామలి మిస్త్రీ లక్ష్మీ బైద్యా, సంతోషి , శశికళ, ఏకాదశీ, అనసూర్య, భాగ్యలక్ష్మి, జమున, కమలా పాల్గొన్నారు.

# హోంగార్డు రంజాన్‌కు తోటి హోంగార్డుల సహాయం

**బెల్లంపల్లి ఆగస్టు 13 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో పనిచేస్తున్న హోంగార్డు ఎండి రంజాన్ భార్య గుండెపోటుతో అనారోగ్యానికి గురై ఇటీవల మరణించింది.మందమర్రి సర్కిల్ లోని తోటి హోంగార్డు మిత్రులు మంగళవారం తమవంతు సహాయంగా12వేల500 రూపాయలు,ఒక రైస్ బ్యాగ్ ఇచ్చి ఆయనకు అండగా నిలిచారు.అదేవిధంగా మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ 25కిలోల రైస్ బ్యాగ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ హోంగార్డు లు దాసరి శ్రావణ్ కుమార్,దుమ్మటి రాజేష్,గంధం రమేష్,చంద్రమోహన్,టి రమేష్,హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పిట్ట కొంచెం కూత ఘణం

**చిన్న వయసులోనే అబ్బుర పరుస్తున్న రియాన్షిక**

**జమ్మికుంట, ఆగస్టు 13 (నినాదం న్యూస్)**



హుజూరాబాద్ మండలం లోని పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన పల్లె సతీష్ ప్రియాంక ల పుత్రిక పల్లె రియాన్షి హుజూరాబాద్ పట్టణంలోని విశ్వప్రగతి పాఠశాలలో నర్సరీ చదువుతుంది..3 1/2 సంవత్సరాల వయస్సులోనే అబ్బురపరుస్తుంది..తన తెలివితో ఆటల లో పాటలలో గానీ తన వైవిధ్యం చూపిస్తుంది..భారత దేశం లో ఉన్న రాష్ట్రాలు వాటి రాజధానులు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలలో ప్రతిజ్ఞలు, తెలుగు పద్యాలు గుక్క తిప్పకుండా చెపుతూ హౌరాఅనిపిస్తుంది.చిన్నతనం లోనే తన టాలెంట్ చూపిస్తుంది.తన తల్లి వృత్తిరీత్యా టీచర్ కావడం, తనని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ తనకి ఇంకా విజ్ఞానాన్ని అందిస్తూ ఉంటే తన కూతురు చెప్పిన వెంటనే నేర్చుకోవడం నేర్చుకున్న దాన్ని తొందరగా చెప్పడం వలన తన కూతురు తెలివితో తల్లిదండ్రులతో పాటు ఆ కుటుంబ సభ్యులు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు సంతోష పడుతున్నారు.

